quicktodaynews.com RNI NO : TELTEL/2023/86487

# క్విక్ టుడే

QUICK TODAY DAILY దినపత్రిక తెలంగాణ

EDITOR : GILLALA BUCHI REDDY. 8125972476 | మల్కాజిగిరి | సంపుటి : 2 సంచిక : 19 | శుక్రవారం 29 సెప్టెంబర్ 2024 | వెల : 3 రూ/.. | పేజీలు - 8

తెలంగాణ భవన్‌లో

## జనతా గ్యారేజ్

రండి.. సమస్యలు చెప్పండని నేతల పిలుపు

క్యూ కట్టిన హైడ్రా బాధితులు..

సమస్యలు వింటున్న నేతలు

7





అబుదాబి వేదికగా

## ఐఫా సినీ పండగ

సందడి చేసిన భారతీయ సినీ తారలు

7



జమ్మూకశ్మీర్‌లో బీజేపీ

## అధికారం ఖాయం

వేర్పాటువాదం.. రక్తపాతానికి చోటులేదు

బీజేపీ పాలన కోరుకుంటున్న కశ్మీర్ ప్రజలు

మూడో విడత ప్రచారాంలో ప్రధాని మోదీ

**జమ్మూ, సెప్టెంబర్28:** తొలి రెండు విడతల పోలింగ్ అనంతరం జమ్మూకశ్మీర్లో తొలిసారి పూర్తి మెజారిటీతో బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయమైందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. బీజేపీ ప్రభుత్వాన్ని ఇక్కడి ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. అక్టోబర్ 1న తుది విడత పోలింగ్ నేపథ్యంలో శనివారంనాడిక్కడ జరిగిన ఎన్నికల ప్రచార సభలో మోదీ పాల్గొన్నారు. ఉగ్రవాదం, అవినీతి అంశాలకు సంబంధించి కాంగ్రెస్, దాని భాగస్వామ్య పార్టీ నేషనల్ కాన్ఫరెన్స్, మెహబూబా ముఫ్తీ సారథ్యంలోని

మిగతా 2లో..




# పేదలకు న్యాయం దక్కాలి

న్యాయ వ్యవస్థలోనూ కృత్రిమ మేధ అమలు

నల్సార్ విద్యార్థులకు డిగ్రీలు, బంగారు పతకాలు ప్రదానం

నల్సార్ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముర్ము

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** ప్రపంచ వ్యాప్తంగా ప్రస్తుతం సాంకేతికంగా ఎన్నో మార్పులు వస్తున్నాయని, న్యాయ వ్యవస్థ కూడా కృత్రిమమేధను మరింత ఉపయోగించుకొని బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని రాష్ట్రపతి ద్రౌపదిముర్ము అన్నారు. కృత్రిమ మేధ పేదలకు అందుబాటులోకి రావాలని, వారికి అండగా నిలవాలని ఆకాంక్షించారు. ధనికులతో పోలిస్తే పేదలు న్యాయం పొందలేక పోతున్నారని.. మెరుగైన సమాజం కోసం ఈ విధానంలో మార్పు రావాలని రాష్ట్రపతి అన్నారు. స్వాతంత్ర్య పోరాటంలో గాంధీజీ న్యాయబద్ధంగా సత్యాగ్రహ దీక్ష చేసి ఆదర్శంగా నిలిచారని ముర్ము అన్నారు. నిబద్ధత, పారదర్శకంగా పనిచేస్తే న్యాయవాద వృత్తిలో ఎంతో ఎత్తుకు ఎదగొచ్చని తెలిపారు. నల్సార్ న్యాయ విశ్వవిద్యాలయంలో నిర్వహించిన 21వ స్నాతకోత్సవంలో రాష్ట్రపతి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. పీహెచ్‌డీ, ఎల్ఎల్ఎంలో

మిగతా 2లో..

హైడ్రా అంటే

# భద్రత.. భరోసా

హైడ్రాను బూచిగా చూపి తప్పడు ప్రచారం

ప్రభుత్వ స్థలాలు, చెరువులు రక్షించుకోవాల్సిందే

హైడ్రాలాంటి వ్యవస్థ దేశంలో ఎక్కడా లేదు

కబ్జాల వెనక ఎందరో పెద్దలు ఉన్నారు

హైడ్రా కమిషనర్ రంగనాథ్ వివరణ



**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించే బాధ్యత హైడ్రాకు ఉందని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. ప్రభుత్వ స్థలాలను కబ్జా చేసి ఇళ్ల, విల్లాలు కట్టుకునే హక్కు ఎవరికీ లేదన్నారు. పరిశుభ్రమైన వాతావారణం ఉండాలంటే చెరువులను రక్షించుకోవాల్సి ఉందన్నారు. ఎండి దానకిశోర్‌తో కలసి శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు.కొన్ని కట్టడాలు కూల్చితే హైడ్రా బాగా పనిచేస్తోందని కితాబు ఇచ్చారు. ఇప్పుడేమో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారం చేస్తున్నారు. అక్రమకట్టడాలను మాత్రమే కూల్చివేశాం. అమీన్‌పూర్‌లో ప్రభుత్వ భూములు పెద్ద ఎత్తున అన్యాక్రాంతం అయ్యాయి. అమీన్‌పూర్‌లో ఒక ఆసుపత్రిపై అధికారులు గతంలో చర్యలు తీసుకున్నా మళ్లీ నిర్మించారు. ఆ ఆసుపత్రిని కూల్చిన సమయంలో అందులో రోగులెవరూ లేరు. వీడియోకూడా రికార్డు చేశాం. ఎన్ కన్వెన్షన్‌ను కూల్చివేశాం.. దాని పక్కన ఉన్న గుడిసెలను కూల్చలేదు. ప్రజలు నివసిస్తున్న భవనాలను ఎక్కడా కూల్చలేదని వివరించారు. ముందస్తు సమాచారం ఇచ్చినా కొందరు ఖాళీ చేయడంలేదు. సరైన

మిగతా 2లో..



వచ్చే ఎన్నికల్లో

## అధికారం మనదే

బీజేపీ సభ్యత్వ నమోదు లక్ష్యం చేరుకోవాలి

పార్టీ శ్రేణులకు బీజేపీ అధ్యక్షుడు నడ్డా సూచన

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** 15 రోజుల్లో నిర్దేశించుకున్న సభ్యత్వ నమోదు లక్ష్యాన్ని పూర్తి చేయాలని , వచ్చే ఎన్నికల్లో అధికారం మనమే చేపట్టాలని బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. బేగంపేట హరిత ప్లాజాలో జరిగిన భాజపా సభ్యత్వ నమోదు కార్యక్రమానికి నడ్డా ముఖ్యఅథిగా హాజరయ్యారు. పార్టీ సభ్యత్వ నమోదుపై దేశ వ్యాప్తంగా పర్యటిస్తున్న ఆయన.. శనివారం పాట్నా నుంచి ప్రత్యేక విమానంలో

మిగతా 2లో..

మూసీ నిర్వాసితుల్ని

## ఆదుకుంటాం

మూసీ సుందరీకరణతో మారనున్న భాగ్యనగరం

వర్షాకాలంలో వరదలు రాకుండా విస్తరణ

ఇప్పటికే ప్రణాళికలు రూపొందించిన ప్రభుత్వం

కార్పొరేషన్ ఎండీ దానకిశోర్ వెల్లడి



**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** మూసీ నిర్వాసితుల్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ దాన కిషోర్ తెలిపారు. మూసీ సుందరకీరణ అవసరమని, హైదరాబాద్ అభివృద్ధిలో అది ఓ భాగమని అన్నారు. దీనికి అందరూ సహకరించాలని అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలు, నిర్వాసితుల తరలింపు, బాధితుల ఆందోళన తదితర అంశాలపై హైడ్రా కమిషనర్ రంగనాథ్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు.గతంలో మూసీకి వరదలు భారీగా వచ్చేవి,

మిగతా 2లో..



మహిళల పేరుతో

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు

అన్ని సేవలు కలిపి ఒకే కార్డు జారీకి సీఎం రేవంత్ ఆదేశం

రేసన్ కార్డు వివరాల ఆధారంగా రూపకల్పన

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** ప్రస్తుతం ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ కార్డుల స్థానంలో అన్ని సేవలనూ కలిపి ఒకే ఫ్యామిలీ డిజిటల్ కార్డు కిందకు తీసుకురావాలని ప్రభుత్వం నిర్ణయించింది. దీనిపై సిఎం రేవంత్ సమీక్షించి పథకాన్ని ముందుకు తీసుకుని వెళ్లాలని సూచిచారు. ఈ క్రమంలో ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ, విధివిధానాలపై సీఎం రేవంత్ రెడ్డి శనివారం సచివాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం జారీ చేసే ఫ్యామిలీ డిజిటల్ కార్డులో మహిళనే ఇంటి యజమానిగా గుర్తిస్తామని తెలిపారు. కుటుంబ సభ్యుల పేర్లు, వారి వివరాలున్నింటినీ కార్డు వెనుక పొందుపర్చాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న రేషన్ కార్డు, ఆరోగ్య శ్రీ డేటా ఆధారంగా ఫ్యామిలీ డిజిటల్ కార్డుల జారీ కోసం కుటుంబాలను నిర్ధారిస్తామని పేర్కొన్నారు. అక్టోబర్ 3వ తేదీ నుండి పైలెట్ ప్రాజెక్ట్‌గా క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. డిజిటల్ కార్డులోనే రేషన్, ఆరోగ్య, ఇతర పథకాలకు సంబంధించి లబ్దిదారుల వివరాలు ఉంటాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పొన్నం ప్రభాకర్, దామోదర రాజనర్సింహ, సీఎస్ శాంతి కుమారి, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి ఇతర అధికారులు పాల్గొన్నారు.

## హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా హతం

ఇజ్రాయెల్ దళాలు హతమార్చినట్లు ధ్రువీకరణ



**న్యూఢిల్లీ, సెప్టెంబర్28:** పేజర్, వాకీటాకీలను పేల్చి హెజ్‌బొల్లాను కంగుతినిపించిన ఇజ్రాయెల్ ఆ వెంటనే ఆ గ్రూప్‌ను కోలుకోనీయకుండా నాయకత్వ హోదాలో ఉన్నవారిని మట్టుపెట్టడం మొదలు పెట్టింది. చివరకు హెజ్‌బొల్లా చీఫ్ హసన్ నస్రల్లాను హతం చేసిటన్లు తాజాగా ప్రకటించింది. దీంతో ఇప్పుడు ఆ సంస్థ తీవ్ర చిక్కుల్లో పడింది. పలువురు ప్రముకులు కూడా ఇందులో హతం అయ్యారు. మరోపక్క లెబనాన్ ప్రభుత్వంలో నస్రల్లా ఎలాంటి పదవులు చేపట్టనప్పటికీ.. ఆ దేశ విధానాల రూపకల్పనలో అతడికి కీలకపాత్ర. తిరుగులేని నేతగా చెలామణీ అయిన అతడికి వారసుడు ఎవరు..? అనే చర్చ మొదలైంది. ఇజ్రాయెల్‌పై పోరాడే విషయంలో ఇరాన్,

మిగతా 2లో..

జవహర్‌నగర్

## డంపింగ్ యార్డ్ ఫుల్

మరిన్ని యార్డుల కోసం జీహెచ్ఎంసీ అన్వేషణ

నగరం చుట్టుపక్కల పలు భూముల గుర్తింపు

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** హైదరాబాద్ ప్రజలు ఊడ్చి పడేసిన చెత్తతో జవహర్ నగర్ డంపింగ్ యార్డు నిండిపోయింది. ఇప్పటికే కిలోమీర్ల పరిధిలో కంపు కోడుతోంది. ఈ క్రమంలో మరిన్ని డంపింగ్ యార్డుల

మిగతా 2లో..



కేబీఆర్ పార్కు చుట్టూ

## ఆరు జంక్షన్ల అభివృద్ధి

రూ.826 కోట్ల ప్రాజెక్టుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదం

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** నగరంలోని కేబీఆర్ పార్కు చుట్టూ 6 జంక్షన్ల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ఆమోదం తెలిపింది. రూ.826 కోట్లతో ఆరు జంక్షన్లను అభివృద్ధి చేసేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆమోదముద్ర వేశారు. ఇటీవల ఆరు జంక్షన్ల అభివృద్ధి నమూనా వీడియోలను జీహెచ్ఎంసీ విడుదల చేసింది. హెచ్‌సీఐటీఐ ప్రాజెక్టులో భాగంగా వీటిని రెండు ప్రాజెక్టులుగా జీహెచ్ఎంసీ అభివృద్ధి

మిగతా 2లో..

హైడ్రా కూల్చివేతల్లో

## బాధితులందరూ హిందువులే

కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** చెరువుల్లో అక్రమ నిర్మాణాలపై ఫోకస్ పెట్టిన హైడ్రా జెట్‌స్పీడులో కూల్చివేతలు చేపట్టింది. ఇప్పటికే అనేక ప్రాంతాల్లో

మిగతా 2లో..

నిర్మలా సీతరామన్‌పై

## కేసు నమోదు

ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశం

ఎన్నికల బాండ్ల పేరిట బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణ

6



కశ్మీర్‌కు రాష్ట్ర హోదా

## పునరుద్ధరిస్తాం

ఎన్నికల ప్రచారంలో ప్రియాంక గాంధీ హామీ

2



## రచయిత్రి బొజ్జా విజయభారతి కన్నుమూత

సంతాపం తెలిపిన సీఎం రేవంత్ రెడ్డి తదితరులు

6



RNI NO : TELTEL/2023/86487

క్విక్ టుడే

QUICK TODAY

ఆదివారం 29 సెప్టెంబర్ 2024

quicktodaynews.com



మొదటి పేజీ తరువాయి..

# పేదలకు న్యాయం దక్కాలి



ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు రాష్ట్రపతి చేతుల మీదుగా బంగారు పతకాలు అందించారు. రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము, స్నాతకోత్సవ ప్రసంగంలో చట్టంలోని వివిధ రంగాలలో నల్సార్ కృషిని ప్రశంసించారు. ప్రధానం గా నల్సార్ జంతు సంరక్షణ చటాల గురించి చేస్తున్న కృషిని ప్రస్తావించారు. ఒరిస్సా ప్రభుత్వంలో తాము మత్స్యశాఖ, జంతు వనరుల అభివృద్ధి మంత్రిగా ఆమె గతంలో పనిచేసిన విషయాన్ని గుర్తు చేసుకుంటూ, జంతువుల రక్షణ, సంక్షేమం గురించి ప్రజలను చైతన్యం చేయడంలో ఈ జంతు సంరక్షణ చట్టాల అవగాహన అత్యవసరం అని అన్నారు. భారతదేశంలోని ప్రాచీన భారత పరిపాలన, న్యాయ సంప్రదాయాలను గురించి మాట్లాడారు. కౌటిల్యుని అర్థశాస్త్రములో, ప్రాచీన భారత్ దేశంలో చట్టపరమైన పరిపాలనా వివరణ ఉన్నది అని తెలిపారు. దక్కన్ ప్రాంతంలో రచించబడిన అపస్తంభధర్మసూత్రాలను ఆమె ప్రస్తావించింది. దేశం ఉన్నత న్యాయ సంప్రదాయాన్ని పట్టభద్రులు గుర్తుఉంచుకోవాలని ఆమె ఉద్బోధించారు .మహాత్మా గాంధీ ,డా. బి.ఆర్ అంబేద్కర్ లనుప్రస్తావిస్తూ,కరుణ వృత్తి పర నైపుణ్యాల సమ్మేళనం ఆ మహా మానవులు అందించిన సూత్రమని అన్నారు . సున్నితత్వం న్యాయబద్ధతఅనే రెండు గుణాల కలయికగా ఆ మహా నాయకులు ఉండినారు అని ఆమె కొనియాడారు. విజయవంతమైన వృత్తి జీవితాన్ని పొందాలనుకునే న్యాయ నిపుణుల కోసం ఆ విలువలను పాటించాలి అని ఆమె చెప్పారు . మన రాజ్యాంగ విలువ లో కీలకమైన సామాజిక న్యాయం అనే భావనను లోతుగా అర్థం చేసుకోవాలని పట్టభద్రులకు ఆమె సూచించారు . నిజాయితీ, ధైర్యం విలువలకు కట్టుబడి సానుకూల సామాజిక మార్పులకు సారథులు గా నూతన స్నాతకులుఉండాలని ఆమె కోరారు. బంగారు పతకాల విజేతలలో బాలిక విద్యార్థులు పతకాలు బాలురు కంటే ఎక్కువ సంఖ్యలో ఉన్నారని అధ్యక్షుడు ముర్ము తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ రోజుల్లో అనేక ఉన్నత విద్యాసంస్థల్లో బాలికా విద్యార్థులు మంచి ప్రతిభను చూపుతున్నారు అనిఆమె అన్నారు. అనేక పరిమితులు ఉన్నప్పటికీ కుమార్తెలు తమ ఉన్నత ప్రదర్శన తో మనల్ని గర్వపడేలా చేస్తున్నారని ఆమె అన్నారు. ఇక్కడ ప్రతిభ చూపిన అమ్మాయిలు ఇతర మహిళలు, తక్కువ ప్రాధాన్యత కలిగిన బాలికలకు సహాయం,సాధికారత కల్పించాలని ఆమె ఉద్బోధించారు. నల్సార్ విశ్వవిద్యాలయం మహిళా న్యాయవాదులు,న్యాయ విద్యార్థులతో కూడిన దేశవ్యాప్త నెట్‌వర్క్‌ను ఏర్పాటు చేయడానికి చొరవ తీసుకోవాలని సలహా ఇచ్చారు. ఈ నెట్‌వర్క్ మహిళలపై అఘాయిత్యాలను అరికట్టడానికి, అలాంటి అఘాయిత్యాల కేసులను ఎదుర్కోవడానికి సంఘటిత ప్రయత్నాలు చేయడానికి ఎంతో పని చేయగలదు అన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తంచేశారు. నల్సార్ గ్రాడ్యుయేట్‌లు సామాజిక న్యాయం అభివృద్ధికి సమర్థవంతమైన సాధనంగా ఉండాలని ,మన జాతీయ లక్ష్యాలను సాకారం చేసుకునేందుకు విలువైన సహకారం అందించాలని కోరుతూ ఆమె తన ప్రసంగాన్ని ముగించారు. నల్సార్ యూనివర్శిటీ ఆఫ్ లా వైస్ ఛాన్సలర్ ప్రొ.కృష్ణదేవరావు తన సంక్షిప్త స్వాగత ప్రసంగంలో వికలగుల హక్కుల చట్టాలు , బాలల హక్కులు, ఖైదీల హక్కులు సంస్కరణల రంగాలలో ప్రస్తుత విద్యా సంవత్సరంలో నల్సార్స్ సాధించిన విజయాలను గురించి పేర్కొన్నారు. విశ్వవిద్యాలయానికి ఆర్థిక సహాయం అందించినందుకు ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అంతర్విభాగ అధ్యయనాలు చేయడం ఆధునిక విద్యారంగంలో చాలా ప్రధానం అని, నల్సార్ బోధనా అభ్యసన పరిశోధన కార్యక్రమాన్ని విస్తరించడానికి, యూనివర్శిటీ విద్య విభాగాలను వైవిధ్యపరచడానికి ఉదారంగా సహాయం అందించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా 57 బాగారు పతకాలను రాష్ట్రపతి బహూకరించారు. బీ ఏ ఎల్ ఎల్బఈ కి చెందిన భవ్య జోహారి డి పది బంగారు పతకాలతో బంగారు పతకాల పట్టికలో అగ్రస్థానంలో ఉండగా, అదే తరగతికి చెందిన కుమారి అమిషి ఏడు పతకాలతో రెండవ స్థానంలో నిలిచారు. నల్సార్ విశ్వవిద్యాలయం ఛాన్సలర్ జస్టిస్ అలోక్ ఆరాధే, గౌరవ అతిథి, గౌరవనీయులైన జస్టిస్ పి.ఎస్. నరసింహ, భారత సుప్రీంకోర్టు న్యాయమూర్తి పట్టభద్రులైన విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో మొత్తం 582 డిగ్రీలను ప్రదానం చేశారు. వాటిలో ఎనిమిది పీహెచ్‌డీలు, లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్‌లో వరుసగా 68 మరియు 48 మాస్టర్స్ డిగ్రీలు ఉన్నాయి, 115 మరియు 28బ్యాచిలర్స్ డిగ్రీ ఇన్ లా మరియు బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ల లో , ప్రదానం చేయబడ్డాయి.ఆనంద ఉత్సాహాలతో స్నాతకోత్సవం ముగిసింది.

### మూసీ నిర్వాసితుల్ని

# ఆదుకుంటాం

అప్పట్లోనూ నిర్వాసితులను తరలించారు. గతంలో మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య పలు సూచనలు చేశారు. ఇటీవల ఖైరతాబాద్‌లో 20 నిమిషాల్లో 9 సె.మీ కుపైగా వర్షపాతం నమోదైంది. చిన్న వర్షాలకే హైదరాబాద్ ముంపునకు గురవుతోంది. నగరంలో ప్రస్తుతం కోటి జనాభా ఉంది. మూసీ పరివాహక ప్రాంతం మురికికూపంలా మారింది.. దాన్ని మార్చాలి. మూసీకి వరదలు వస్తే ఇబ్బందులు పడేది ప్రజలే. కుచించుకుపోయిన మూసీని విస్తరించడమే మా లక్ష్యం. మూసీ సుందరీకరణ ద్వారా ఉద్యోగ అవకాశాలు వస్తాయి. మూసీ పరిధిలోని ఎమ్మెల్యేలను తీసుకొని క్షేత్ర పర్యటనకు వెళ్తాం. 2030 కల్లా హైదరాబాద్ ఆర్థిక వ్యవస్థ 250 బిలియన్ డాలర్లకు చేరుతుంది. మూసీలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నాం. 2026 జూన్ లోపు మూసీ నదిలో మంచినీరు ప్రవహించాలని సీఎం ఆదేశించారు. నదిలోకి వచ్చే నీటిని శుద్ధి చేసేందుకు రూ.3,800 కోట్లు వ్యయం చేస్తున్నాం. మూసీ రివర్‌ఫ్రంట్ పక్కనే పార్కులు, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తాం. 55 కి.మీ పొడవైన ఈస్ట్, వెస్ట్ కారిడార్లు నిర్మిస్తాం. దీంతో నగరంలో ట్రాఫిక్ తగ్గుతుంది. 3 నెలల క్రితం మూసీ రివర్ ఫ్రంట్ కార్పొరేషన్ అధికారులు 55 కి.మీ మేర డ్రోన్ సర్వే చేసి దాదాపు 10,600 ఇళ్లు, నిర్మాణాలు.. బఫర్ జోన్, రివర్‌బెడ్‌లో ఉన్నాయని గుర్తించారు. ఏదో ఒక రోజు వారిని ఖాళీ చేయించాల్సిందే. నిర్వాసితుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశాం. డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లు కేటాయిస్తాం. ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఒక్కో కుటుంబానికి రూ.25లక్షల నుంచి 30లక్షల విలువ చేసే ఇళ్లు ఇస్తున్నాం. నిర్వాసితుల్ని ఎవరినీ బలవంతంగా తరలించలేదు. వారితో సామరస్యంగా మాట్లాడే డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లకు తరలిస్తున్నాం. హైడ్రా అధికారులు చట్టానికి లోబడే పనిచేస్తున్నారు. మూసీ ఆధునికీకరణకు ప్రజలందరూ సహకరించాలని దాన కిషోర్ విజ్ఞప్తి చేశారు. అప్పట్లో మూసీకి భారీ వరదలు వచ్చాయని, గతంలో వరదలతో ప్రాణ నష్టం జరిగిందని తెలిపారు. గతంలోనూ నిర్వాసితులను తరలించారని గుర్తుచేశారు. మూసీ సుందరీకరణకు మోక్షగుండం విశ్వేశ్వరయ్య సూచనలు చేశారని చెప్పారు. హైదరాబాద్ లో ప్రస్తుతం కోటి జనాభా ఉందని, హైదరాబాద్‌కు వరదల ముంపును తగ్గించేందుకే మూసీ ప్రక్షాళన చేయాలని నిర్ణయించినట్లు దానకిషోర్ స్పష్టం చేశారు. మూసీకి వరద పోటెత్తితే ఇబ్బంది పడేది స్థానికంగా ఉండే జనాలేనని చెప్పారు. ప్రముఖ కట్టడాలను పరిరక్షించేందుకు చర్యలు చేపట్టామని, నగరంలో వచ్చే మురికినంతా క్లీన్ చేసే ప్రక్రియ మొదలుపెట్టామని పేర్కొన్నారు. మూసీలో మంచినీరు ప్రవహిస్తే వ్యవసాయం మరింత పెరుగుతుందని, 2026 నాటికి మూసీలో మంచినీరు ప్రవహించేలా చేస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యేలతో కలిసి బాధిత ప్రాంతాల్లో పర్యటిస్తామని దానకిషోర్ చెప్పారు.

### జమ్మూకశ్మీర్‌లో బీజేపీ

# అధికారం ఖాయం

పీడీపీపై విమర్శలు గుప్పించారు. మొదటి రెండు విడతల పోలింగ్ సరళితో బీజేపీ తొలిసారి జమ్మూకశ్మీర్‌లో పూర్తి మెజారిటీ సాధించడం ఖాయమైంది. బీజేపీ ప్రభుత్వాన్ని ప్రజలు కోరుకుంటున్నారు. రెండు విడతల్లో ప్రజలు భారీగా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. దీంతో బీజేపీ గెలుపు తథ్యమైందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. ప్రజల అభిమతంతో తొలిసారి జమ్మూకశ్మీర్‌లో ప్రభుత్వం ఏర్పడనుందని, ఇక్కడ ఎన్నో ఆలయాలు ఉన్నాయని, ఈ అవకాశాన్ని వదులుకోవద్దని, బీజేపీ ప్రభుత్వం ప్రజల సమస్యలన్నింటినీ పరిష్కరిస్తుందని భరోసా ఇచ్చారు. జమ్మూకశ్మీర్‌లోని కాంగ్రెస్, ఎన్‌సీ, పీడీపీల 'మూడు కుటుంబాల' పాలనతో ప్రజలు విసిగిపోయారని, ప్రజలు శాంతిని కోరుకుంటున్నారని ప్రధాని అన్నారు. అవినీతి, ఉద్యోగాల్లో వివక్ష తిరిగి చోటుచేసుకోరాదని, వేర్పాటువాదం, రక్తపాతానికి ఇంకెంత మాత్రం చోటులేదని ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడి ప్రజలు శాంతిని కోరుకుంటున్నారు. తమ పిల్లలకు మంచి భవిష్యత్తును ఆశిస్తున్నాను. ఆ కారణంగానే జమ్మూకశ్మీర్ ప్రజలు బీజేపీ పాలన రావాలని కోరుకుంటున్నారు' అని మోదీ అన్నారు. 2016 సెప్టెంబర్ 18న భారత్ చేపట్టిన సర్జికల్ దాడులను ప్రధాని గుర్తుచేస్తూ, సరిహద్దు ఉగ్రవాదంపై సర్జికల్ దాడులతో ప్రపంచానికి తాము విస్పష్టమైన సందేశం ఇచ్చామని, ఇది న్యూ ఇండియా అని, ఉగ్రవాదాన్ని సహించేది లేదని చాలా స్పష్టంగా తెలియజేశామని అన్నారు. ఉగ్రవాదులు తెగబడితే వారెక్కడున్నా మోదీ వెతికి పట్టుకుంటారనే విషయం వారికి బాగా తెలుసునన్నారు. కాంగ్రెస్ పార్టీ మాత్రం సర్జికల్ దాడులకు ఆధారాలు చూపెట్టమని ఆర్మీని నిలదీస్తోందని ప్రధాని విమర్శించారు. కాగా, అక్టోబర్ 1న జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల తుడి (మూడవ) విడత పోలింగ్ జరుగనుంది. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడతాయి.

### హైడ్రా అంటే

# భద్రత.. భరోసా

సమయం ఇచ్చిన తర్వాతే ఆక్రమణలు కూల్చివేస్తున్నాం. ఇటీవల కూకట్‌పల్లి నల్ల చెరువులో ఆక్రమణలు కూల్చివేశాం. పేదలు, మధ్యతరగతి ప్రజలు చెరువులు ఆక్రమించరు. అక్రమ కట్టడాల వెనుక పెద్దవాళ్లు ఉన్నారు. ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణకే ముఖ్యమంత్రి హైడ్రాను తీసుకొచ్చారు. చెరువులు, నాలాలు కబ్జా చేస్తుంటే చూస్తూ ఊరుకోం. ఇప్పుడు కాకపోతే.. ఇంకెప్పుడు చెరువులు నాలాలను కాపాడుకోలేం. పేదలకు ఇబ్బంది చేయాలనేది హైడ్రా అభిమతం కాదు. ఒవైసీ, మల్లారెడ్డి, పల్లా రాజేశ్వర్‌రెడ్డికికి చెందిన కాలేజీలపై ఫిర్యాదులు వచ్చాయి. విద్యా సంవత్సరం నష్టపోతారనే వాటిపై చర్యలుతీసుకోలేదు. విపత్తు నిర్వహణ, ఆస్తుల పరిరక్షణ హైడ్రా బాధ్యత. హైడ్రాను బూచిగా చూపించి ప్రజలను భయపెడితే భవిష్యత్ తరాలకు నష్టం జరుగుతుంది. చెరువులు, ప్రభుత్వ భూములను ఎవరూ కాపాడలేరు. జన్వాడ ఫామ్‌హౌస్ 111 జీవో పరిధిలో ఉంది. 111 జీవో హైడ్రా పరిధిలోకి రాదని రంగనాథ్ వివరించారు. చెరువులు, నాలాలు కాపాడడమే హైడ్రా లక్ష్యమని వెల్లడించారు. ఆర్టికల్ 21 ప్రకారం.. పరిశుభ్రమైన వాతావరణం రైట్ టూ లైఫ్ ఉద్దేశమన్నారు. హైడ్రా డిజాస్టర్ మేనేజ్మెంట్, ఎసెట్ ప్రొటెక్ట్ ఉద్దేశ్యం.. వాటి పరిరక్షణ మా బాధ్యత అని పేర్కొన్నారు. నదులు, చెరువులు, నాలాలు ప్రజల ఆస్తులేనన్నారు. సోషల్ మీడియాలో హైడ్రాపై తప్పుడు ప్రచారం జరుగుతోందని ఆయన తెలిపారు. కొందరు బలవంతులు అక్రమ కట్టడాల వెనుక ఉన్నారన్నారు. అనధికార ఆస్తులను కూల్చివేశామన్న ఆయన.. ఇప్పటి వరకు 21, 22 ప్రాంతాల్లో కూల్చివేతలు చేశామన్నారు. కొంతమంది దుండిగల్, అమీన్‌పూర్ ప్రాంతంలో నకిలీ పర్మిషన్లు ఇచ్చారు. అలా పర్మిషన్లు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేశామని.. పంచాయతీ సెక్రటరీని సస్పెండ్ చేశామన్నారు. కొంతమంది ఆస్తులు కొనుగోలు చేసే ముందు సరైన విచారణ చేయకుండా కొనుగోలు చేస్తున్నారని.. పంచాయతీ పర్మిషన్లు క్యాన్సిల్ చేసిన తర్వాత కూడా కొందరు నిర్మాణాలు చేపట్టారన్నారు. తప్పులు చేసిన బిల్డర్లపై క్రిమినల్ కేసులు పెడుతున్నామన్నారు.సున్నం చెరువులో వెంకటేష్ అనే వ్యక్తి ఒంటిపై కిరోసిన్ పోసుకున్న వ్యక్తి ట్యాంకర్ల బిజినెస్ చేస్తాడని.. ఒకరోజు ఆదాయం లక్షకు పైనే ఉంటుందన్నారు. ఎఫ్టీఎల్‌లో ప్రజలు నివాసం ఉండే సముదాయాల జోలికి వెళ్లడం లేదన్నారు. కూల్చివేతలకు సంబంధించి సంబంధిత ఇంటి యజమానులకు సమాచారం ఇస్తున్నామన్నారు. బుచ్చమ్మ ఆత్మహత్య చేసుకోవడం వెనుక వేరే కారణం ఉందన్నారు. హైడ్రా అంటే ఒక భరోసా? హైడ్రాను భూచి, రాక్షసిగా చూపించొద్దని రంగనాథ్ సూచించారు. దేశంలో ఎక్కడా హైడ్రా లాంటి వ్యవస్థ లేదన్నారు. హైడ్రాను భయంగా చూపొద్దు.. హైడ్రా అంటే బాధ్యత, భరోసా అని పేర్కొన్నారు. పర్మిషన్ ఉందని చెబుతోంది తప్పు.. ఒకవేళ పర్మిషన్ చూపినా అవన్నీ తప్పు.. వాటి సమయం ముగిసి ఎంతో కాలం అవుతుందన్నారు.

# వచ్చే ఎన్నికల్లో అధికారం మనదే

బేగంపేట చేరుకున్నారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు, పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులతో పాటు రాష్ట్ర పదాధికారులతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో జరుగుతున్న పార్టీ సభ్యత్వ నమోదుపై ఆరా తీశారు. తెలంగాణలో 50లక్షల సభ్యత్వ నమోదు లక్ష్యంగా పెట్టుకోగా.. లక్ష్యానికి మించి చేయాలని దిశానిర్దేశం చేశారు. లోక్‌సభ ఎన్నికల్లో రాష్ట్రం నుంచి 77 లక్షల ఓట్లు, 8 ఎంపీ సీట్లు వచ్చిన విషయాన్ని గుర్తు చేశారు. 77లక్షల ఓట్లు వచ్చినప్పుడు 50 లక్షల సభ్యత్వం అంత కష్టమేమీ కాదని.. అన్ని వర్గాలను కలిసి సభ్యత్వం తీసుకోవాలని సూచించారు. అత్యధిక సభ్యత్వం నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని స్పష్టం చేశారు. సభ్యత్వ నమోదుతో పాటు స్థానిక సమస్యలపై పోరాటం చేయాలని దిశా నిర్దేశర చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం తీసుకోవాల్సిన అంశాలపై జేపీ నడ్డా ఆరా తీసినట్టు సమాచారం. అలాగే ప్రజాసమస్యలపై పోరాటం చేయాలని నడ్డా సూచించారు. పార్టీ లైన్ దాటకుండా ఎప్పటికప్పుడు.. అధిష్ఠానం నిర్ణయానికి అనుగుణంగా పనిచేయాలని నడ్డా హితవు పలికారు. పార్టీలో ఎలాంటి గ్రూపు రాజకీయాలకు అవకాశం లేదని నడ్డా హెచ్చరించారు. వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నేతలు సమన్వయంతో ముందుకు వెళ్లాలని జేపీ నడ్డా ఆదేశించారు. అత్యధిక సభ్యత్వ నమోదు చేయించిన వారికే పదవులు దక్కుతాయని నడ్డా స్పష్టం చేశారు. రాష్ట్రంలో నెలకొన్న తాజా రాజకీయ పరిస్థితులు, పార్టీ బలోపేతం అంశాలపై ఆరా తీశారు. ఈ సమావేశానికి రాష్ట్ర సభ్యత్వ ఇన్‌చార్జి అరవింద్ మీనన్, సంస్థగత రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ తివారీ, బండి సంజయ్, లక్ష్మణ్, ఎమ్మెల్యేలు మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, కాటిపల్లి వెంకట రమణారెడ్డి హాజరయ్యారు. బీజేపీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో జేపీ నడ్డాపై ఎంపీ ఈటల రాజేందర్ అసహనం వ్యక్తం చేశారు. సభ్యత్వ నమోదులో టైం గడువు విధించడం సరికాదని ఈటల రాజేందర్ అన్నారు పార్టీ అధిష్ఠానం ఇచ్చిన టార్గెట్ పూర్తి చేస్తామని ఈటల రాజేందర్ తెలిపారు.

# హెజ్‌బొల్లా అధినేత హసన్ నస్రల్లా హతం

హెజ్‌బొల్లా కలిసే ముందుకువెళ్తున్నాయి. దాంతో తదుపరి అధిపతి ఈ రెండువర్గాల ఆమోదం ఉన్నవ్యక్తే ఉంటారని తెలుస్తోంది. ఆ గ్రూప్ రాజకీయ వ్యవహారాలను పర్యవేక్షించే హాషీమ్ సఫీద్దీన్ నస్రల్లాను వారసుడిగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయని అంతర్జాతీయ మీడియా కథనాలు తెలిపాయి. అతడు హెజ్‌బొల్లాకు చెందిన జిహాద్ కౌన్సిల్ సభ్యుడు. అన్నింటికి మించి నస్రల్లా బంధువు. నాయకత్వ బాధ్యతలను అప్పగించేందుకు వీలుగా నస్రల్లా అతడిని తీర్చిదిద్దినట్లు ఆ కథనాలు పేర్కొన్నాయి. అలాగే ఇద్దరిలోనూ పోలికలు ఉంటాయట. అతడిని 2017లో అమెరికా ఉగ్రవాదిగా ప్రకటించింది. ఇదిలా ఉంటే.. 1992లో అప్పటి హెజ్‌బొల్లా అధినేత అబ్బాస్ అల్ ముసావిని ఇజ్రాయెల్ దళాలు హతమార్చడంతో గ్రూప్ పగ్గాలు చేపట్టినప్పుడు నస్రల్లా వయసు 32 ఏళ్లే. అతడి నాయకత్వంలో హెజ్‌బొల్లా ఇంతలా బలపడి ఉంటుందని బహుశా అప్పుడు ఇజ్రాయెల్ మిలిటరీ దళాలు ఊహించకపోవచ్చు. 2006లో లెబనాన్‌లో 34 రోజుల పాటు జరిగిన యుద్ధంలో ఇజ్రాయెల్ వెనుదిరగడంలో అతడు కీలక ప్రాత పోషించాడు. అప్పటి నుంచే ఇజ్రాయెల్‌కు బద్ధ శత్రువుగా మారాడు. గాజాలో కాల్పుల విరమణ జరిగే దాక.. ఇజ్రాయెల్‌పై తమ దాడులు ఆగవని ఇటీవల నస్రల్లా ప్రకటన చేశాడు. నస్రల్లాను అంతమొందించేందుకు ఇజ్రాయెల్ అనేకసార్లు ప్రయత్నించి.. తాజాగా విజయం సాధించింది. అతడి మరణాన్ని తాజాగా హెజ్‌బొల్లా కూడా ధ్రువీకరించింది.

### కేబీఆర్ పార్కు చుట్టూ

# ఆరు జంక్షన్ల అభివృద్ధి

చేయనుంది. మొదటి ప్యాకేజీలో రూ.421 కోట్లతో జూబ్లీహిల్స్ చెక్ పోస్టు జంక్షన్, కేబీఆర్ ఎంట్రెన్స్ జంక్షన్ అభివృద్ధి చేయనున్నారు. రెండో ప్యాకేజీలో రూ.405 కోట్లతో రోడ్ నెం.45 జంక్షన్, ఫిల్మ్ నగర్ జంక్షన్, మహారాజా అగ్రసేన్ జంక్షన్, క్యాన్సర్ హాస్పిటల్ జంక్షన్ల అభివృద్ధి చేసేందుకు ప్రణాళిక రూపొందించారు.

### హైడ్రా కూల్చివేతల్లో

# బాధితులందరూ హిందువులే

పేదలకు చెందిన నిర్మాణాలను హైడ్రా కూల్చివేసింది. దీంతో హైడ్రాపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తాజాగా హైడ్రా కూల్చివేతలపై కేంద్రమంత్రి బండి సంజయ్ సంచలన ఆరోపణలు చేశారు. హైడ్రా తీరుపై కేంద్ర మంత్రి స్వయంగా పాట పాడి వినిపించారు. 'పారాణి ఇంకా ఆరలేదు. తోరణాల కల వాడనేలేదు అంటూ పాట పాడి సెటైర్లు విసిరారు. ఇప్పటి వరకు జరిగిన కూల్చి వేతలన్నీ హిందువులవే అంటూ సెన్సేషనల్ కామెంట్స్ చేశారు. ముస్లింలకు సంబంధించిన ఏ ఒక్క బిల్డింగ్ కూల్చలేదన్నారు. హైడ్రా పేరుతో కాంగ్రెస్ కొరివితో తల గోక్కుంటోందని అన్నారు. హైడ్రాకు బీజేపీ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు. కానీ హైడ్రా నిర్ణయం వల్ల పేదలు రోడ్డున పడ్డారని మండిపడ్డారు. రేపు మూసీ వల్ల పేద ప్రజలకు తీరని అన్యాయం జరగనుందన్నారు. మూసి పేరిట లేని ఇబ్బందులు తెస్తున్నారని తెలిపారు. గతంలో ఒకాయన ఇలా అని ఫామ్ హౌస్ లో పడుకున్నారంటూ వ్యాఖ్యలు చేశారు. జీతాలు ఇవ్వడానికి, రుణమాఫీ, ఆరు గ్యారెంటీలకు డబ్బులు లేవని.. లోకల్ బాడి ఎన్నికల్లో కాంగ్రెస్ పూర్తిగా డౌన్ అవుతుందన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్‌లకు ఒకటే గతి పడుతుందని హెచ్చరించారు. తెలంగాణ మరో శ్రీలంక కాబోతోందంటూ కేంద్రమంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. గ్రామ పంచాయతీ నిధులే అంశంగా ఎన్నికలకు కాంగ్రెస్, బీఆర్ఎస్‌లు సిద్ధమా అంటూ సవాల్ విసారారు. గతంలో ఇచ్చిన నిధులపై లోకల్ బాడి ఎన్నికలకు రావాలి అంటూ రెండు పార్టీలకు బండి ఛాలెంజ్ విసిరారు. బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని మనవి చేశారు. అలాగే హిందువులపై జగన్ మోహన్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. జగన్మోహన్ రెడ్డి నైతికంగా ఫెయిల్ అయ్యారన్నారు. మక్కా , వాటికన్ సిటీలకు వెళితే కొన్ని నిబంధనలు ఉంటాయని.. దానిమీద మాట్లాడే దమ్ము జగన్మోహన్ రెడ్డికి ఉందా అని ప్రశ్నించారు. హిందువులపై మాట్లాడి జగన్‌మోహన్ రెడ్డి మరింత అపవాదు మూటగట్టు కున్నారన్నారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో దళితులకు గుడి ప్రవేశం ఇవ్వలేదని.. అదే ఇప్పుడు జగన్మోహన్ రెడ్డి ఫాలో అవుతున్నారన్నారు. మదర్సలపై మాట్లాడే అర్హత ఒవైసీకి లేదన్నారు. ఓల్డ్ సిటీ న్యూ సిటీ ఎందుకు కాలేదని ప్రశ్నించారు. గతంలో కేసీఆర్.. బండి సంజయ్‌ను బచ్చగాడు అన్నాడు.. బచ్చగాడి దమ్ము ఏంటో చూశారు అంటూ బండి సంజయ్ పేర్కొన్నారు.

### జవహర్‌నగర్

# డంపింగ్ యార్డ్ ఫుల్

అవసరం ఏర్పడింది. దీంతో మహానగరం చుట్టూ డంపింగ్ యార్డులు ఏర్పాటు చేసేందుకు జీహెచ్‌ఎంసీ కసరత్తు చేస్తోంది. జవహర్‌నగర్ డంపింగ్ యార్డుపై వ్యర్థాల భారం తగ్గించేలా ప్రత్యామ్నాయ స్థలాలను గుర్తించారు. ఆ భూములను బల్దియాకు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని రంగారెడ్డి, సంగారెడ్డి కలెక్టర్లకు కమిషనర్ ఆమ్రపాలి లేఖ రాశారు. ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని లేఖలో కోరారు. ప్యారానగర్‌తో పాటు రంగారెడ్డి జిల్లా తలకొండపల్లిలోని ఖానాపూర్, సంగారెడ్డి పటాన్‌చెరు మండలంలోని లక్డారం, దుండిగల్, చౌటుప్పల్‌లోని మల్కాపూర్ ప్రాంతాల్లో భూములను డంపింగ్ యార్డు ఏర్పాటుకు గుర్తించారు. పరిసర ప్రాంతాల ప్రజలకు దుర్వాసన రాకుండా, పర్యావరణంపై ప్రభావం పడకుండా అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో వ్యర్థాల పునర్వినియోగం, నిర్వహణ చేపడతామని అధికారులు చెబుతున్నారు. ఇందులో భాగంగా తడి చెత్త నుంచి బయో గ్యాస్, సేంద్రియ ఎరువులు, పొడి చెత్త నుంచి విద్యుదుత్పత్తికి ఏర్పాట్లు చేయనున్నారు. ప్యారానగర్‌లోని 152 ఎకరాల స్థలాన్ని డంపింగ్ యార్డు కోసం గతంలో గుర్తించారు. రహదారి, ఇతరత్రా నిర్మాణ పనులూ ప్రారంభించారు. స్థానికులు అడ్డుకోవడంతో తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఇక్కడ 15 మెగావాట్ల సామర్థ్యంతో చెత్త నుంచి విద్యుదుత్పత్తి చేసే ఎ÷-లాంట్‌ను నిర్మించాలని భావిస్తున్నారు. రోజూ 270 టన్నుల తడి చెత్తతో బయోగ్యాస్ ఉత్పత్తికి ఏర్పాటుచేయనున్నారు. చెత్తనూ భూగర్భంలోని బంకర్‌లో వేసి తడి, పొడి చెత్తగా వేరు చేస్తామని అధికారులు చెబుతున్నారు. కాగా, ప్రస్తుతం నగరంలో రోజూ 7,500 మెట్రిక్ టన్నుల చెత్త వెలువడుతోంది. ప్రస్తుతం జవహర్‌నగర్‌లో లక్ష టన్నులకుపైగా టన్నుల వ్యర్థాల తడి, పొడి చెత్త కుప్పలు ఉన్నాయి.

# కశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తాం

### ఎన్నికల ప్రచారంలో ప్రియాంక హామీ



**శ్రీనగర్, సెప్టెంబర్28:** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని ఆ పార్టీ నేత ప్రియాంక గాంధీ వాద్రా తెలిపారు. దేశవ్యాప్తంగా భావోద్వేగాలను రాజేయడానికి జమ్మూకశ్మీర్‌ను ఓ పావుగా భాజపా వాడుకుంటోందని ఆరోపించారు. జమ్మూకశ్మీర్ ఎన్నికల్లో భాగంగా ఇక్కడి నిర్వహించిన ఎన్నికల ప్రచార సభలో శనివారం ఆమె మాట్లాడారు. ఈ సందర్భంగా మోదీ, అమిత్ షాపై విరుచుకుపడ్డారు. జమ్మూకశ్మీర్ పట్ల కాంగ్రెస్‌కు స్పష్టమైన విధానం ఉందని ప్రియాంక గాంధీ అన్నారు. తమ పార్టీ అధికారంలోకి రాగానే రాష్ట్ర హోదా పునరుద్ధరిస్తామని చెప్పారు. దర్బార్ సంప్రదాయాన్ని (సీజన్ వారీగా జమ్మూ, శ్రీనగర్ మధ్య ప్రభుత్వ కార్యాలయాల మార్పిడి) పునరుద్ధరిస్తామని చెప్పారు. జమ్మూకశ్మీర్ పౌరుల హక్కులను కాపాడుతామని, ఉపాధి అవకాశాలు కల్పిస్తామని హామీ ఇచ్చారు. తన నాన్నమ్మ ఇందిర గాంధీకి జమ్మూకశ్మీర్‌తో ఉన్న అనుబంధాన్ని ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఆమె హత్య కావడానికి నాలుగైదు రోజుల ముందు కశ్మీర్ అందాలను చూడాలనుకుంటున్నట్లు తమతో పేర్కొన్నారని ప్రియాంక ఈ సందర్భంగా పేర్కొన్నారు. 'మీకు రాష్ట్ర హోదా కావాలంటే తమకు ఓటేయండని అమిత్‌షా అడుగుతున్నారు. జమ్మూకశ్మీర్‌పై ప్రధాని మోదీకి ఏమాత్రం ప్రేమ లేదని, వారి సమస్యలు ఆయనకు పట్టవని విమర్శించారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
QUICK TODAY
ఆదివారం 29 సెప్టెంబర్ 2024
quicktodaynews.com




### కల్తీనెయ్యి పాపం..

# ముమ్మాటికీ జగన్‌దే

### మంత్రి సత్యకుమార్ యాదవ్

**ధర్మవరం, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగించిన పాపం వైకాపా అధినేత జగన్‌దే అని.. ఆయన ప్రజలకు క్షమాపణ చెప్పాలని మంత్రి సత్యకుమార్ యాదవ్ డిమాండ్ చేశారు. శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మంత్రి మాట్లాడారు. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు తన బంధువులైన వైవీ సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్ రెడ్డిలను తితిదే ఛైర్మన్లుగా, తనకు అనుకూలమైన అధికారి ధర్మారెడ్డిని ఈవోగా నియమించారని చెప్పారు. శ్రీవారి లడ్డూ ప్రసాదంలో వినియోగించిన నెయ్యి విషయంలో జగన్ అబద్ధాలు చెబుతున్నారని విమర్శించారు. దీంతో ప్రపంచవ్యాప్తంగా వెంకటేశ్వర స్వామి భక్తులు ఆందోళనకు గురయ్యారన్నారు. నాలుగు గోడల మధ్య బైబిల్ చదువుతానని, బయట ఇతర మతాలను గౌరవిస్తానని చెప్పిన జగన్.. డిక్లరేషన్‌లో సంతకం చేసే ధైర్యం లేక తిరుమలకు వెళ్లలేదని ఎద్దేవా చేశారు.

## రచయిత్రి బొజ్జా విజయభారతి కన్నుమూత



**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** ప్రముఖ రచయిత్రి బొజ్జా విజయభారతి కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమె చికిత్స పొందుతూ శనివారం ఉదయం తుదిశ్వాస విడిచారు. నిన్న తీవ్ర అస్వస్థతకు గురికావడంతో ఆమెను సనత్‌నగర్‌లోని రెనోవా ఆస్పత్రికి కుటుంబ సభ్యులు తరలించారు. విజయభారతి మృతితో ఆమె కుటుంబంలో విషాదఛాయలు అలుముకున్నాయి. ఆమె మృతిపట్ల పలువురు రచయితలు, మేధావులు, నాయకులు సంతాపం ప్రకటించారు. దళిత సాహిత్యానికి తీరని లోటు అని పేర్కొన్నారు. సిఎం రేవంత్ రెడ్డి, కెసిఆర్ తదితరులు సంతాపం ప్రకటించారు. 1968లో ప్రముఖ హేతువాది, దళిత నాయకుడు, న్యాయవాది బొజ్జా తారకంను విజయభారతి వివాహం చేసుకున్నారు. బొజ్జా తారకం, విజయభారతి దంపతుల కుమారుడు రాహుల్ బొజ్జా.. ఈయన ప్రస్తుతం తెలంగాణ కేడర్‌లో ఐఏఎస్‌గా విధులు నిర్వర్తిస్తున్నారు. తూర్పు గోదావరి జిల్లా రాజోలులో 1941లో ప్రముఖ రచయిత బోయి భీమన్న, నాగరత్నమ్మ దంపతులకు విజయభారతి జన్మించారు. కోఠి ఉమెన్స్ కాలేజీ నుంచి పీజీ పూర్తి చేశారు. దక్షిణ దేశీయాంధ్ర వాఙ్మయం ? సాంఘిక పరిస్థితులు అను అంశంపై పరిశోధన చేసి ఉస్మానియా విశ్వవిద్యాలయం నుండి డాక్టరేట్ పట్టా పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయంలో తెలుగులో డాక్టరేట్ పొందిన రెండో మహిళ విజయభారతి కావడం విశేషం. తెలుగు అకాడమీ డైరెక్టర్‌గా విజయభారతి తనదైన ముద్ర వేశారు.

## నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదు

### ప్రజాప్రతినిధుల కోర్టు ఆదేశం

**బెంగళూరు, సెప్టెంబర్28:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు కోర్టు షాక్ ఇచ్చింది. ఎన్నికల బాండ్ల నేపథ్యంలో బెదిరింపులకు పాల్పడ్డారనే ఆరోపణల నేపథ్యంలో నిర్మలా సీతారామన్‌పై కేసు నమోదు చేయాలని బెంగళూరులోని తిలక్ నగర్ పీఎస్ పోలీసులను ప్రత్యేక న్యాయస్థానం ఆదేశించింది. ఈ ఆరోపణల కారణంగా జ్ఞానదికార్ సంఘర్ష పరిషత్ సంస్థ సహా అధ్యక్షుడు అదర్ష్ అయ్యార్ తిలక్ నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. అయితే ఈ ఫిర్యాదు స్వీకరించేందుకు తిలక్ నగర్ పోలీసులు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో గతేడాది ఏప్రిల్‌లో చట్టసభ ప్రతినిధుల కోర్టులో ఆయన పిటిషన్ దాఖలు చేశారు. దాంతో ఈ పిటిషన్‌పై శుక్రవారం కోర్టు విచారణ చేపట్టింది. అందులోభాగంగా కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని కోర్టు ఆదేశించింది. అనంతరం ఈ కేసు విచారణను అక్టోబర్ 10వ తేదీకి కోర్టు వాయిదా వేసింది. ఈ కేసులో కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్, ఈడీ ఉన్నతాధికారులు, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కర్ణాటక బీజేపీ అగ్రనేతలు నళిని కుమార్ కతీల్, విజయేంద్రలకు వ్యతిరేకంగా పోలీసులకు ఫిర్యాదు చేశారు.

### మూసీ సుందరీకరణలో

## రేవంత్ రెడ్డి ఘరానా మోసం

### మూడింతలు అంచనాల పెంపు వెనక కుట్రలు: కేటీఆర్

**హైదరాబాద్, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** మూసీ సుందరీకరణ పేరుతో సీఎం రేవంత్ రెడ్డి ఘరానా మోసానికి దిగారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు( ఆరోపించారు. మూసీ సుందరీకరణకు అంచనాలు అమాంతంగా ఎందుకు పెంచారని ఆయన ప్రశ్నించారు. ఈ మేరకు ఎక్స్‌లో ఓ పోస్ట్ చేశారు. రూ.50 వేల కోట్ల అంచనాలను రూ.1.50 లక్షల కోట్లకు ఎందుకు పెంచారన్నారు. మూసీ ద్వారా ఎంత మందికి తాగునీరు, సాగునీరు ఇస్తారని ప్రశ్నించారు. ' మొన్న.. 50 వేల కోట్లు అయితదన్నరు. నిన్న.. 70 వేల కోట్లు వెచ్చిస్తామన్నరు. నేడు.. లక్షా 50 వేల కోట్లు ఖర్చు చేస్తామంటున్నరు. తెలంగాణ రైతుల తలరాతను మార్చిన కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ. 80 వేల కోట్లయితేనే గల్లీ నుంచి ఢిల్లీదాకా గగ్గోలుపెట్టింది కాంగ్రెస్. మరి.. సుందరీకరణకే.. రూ.లక్షా యాభై వేల కోట్లా.. పదిహేను పక్కన ఇన్ని సున్నాలా.. ఇంతకీ మూసీ ప్రాజెక్టుతో.. మురిసే రైతులెందరు..! నిల్వ ఉంచే టీఎంసీలెన్ని..! సాగులోకి వచ్చే ఎకరాలెన్ని.. పెరిగే పంటల దిగుబడి ఎంత.. తీర్చే పారిశ్రామిక అవసరాలెంత.? కొత్తగా నిర్మించే భారీ రిజర్వాయర్లుఎ÷న్ని..!!! పుట్టిన గడ్డపై.. మమకారం లేని.. ముఖ్యమంత్రి గారికి..పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకన్నా.. మూసీ ప్రాజెక్టుపైనే ఎందుకింత మక్కువ ? చివరిదశలో ఉన్న ప్రాజెక్టును పక్కనపెట్టి.. కోల్డ్ స్టోరేజీలోకి నెట్టి మూసీ చుట్టే ఎందుకింత మంత్రాంగం..?? లండన్ లోని థేమ్స్ లాగా మారుస్తామనే వ్యూహం వెనక థీమ్ ఏంటి ? గేమ్ ఎ÷-లాన్ ఏంటి ?? మూడింతలు పెంచిన మూసీ అంచనా వ్యయం కాంగ్రెస్ ధనదాహానికి సజీవ సాక్ష్యం. తట్టెడు మన్ను తీయకముందే.. కోట్లు తన్నుకుపోయే కుట్రకు తెరతీస్తే భరించం. 'మూసీ రివర్ ఫ్రంట్' పేరిట..బ్యాక్ డోర్ లో జరుగుతున్న బాగోతాన్ని తెలంగాణ సమాజం అనుక్షణం గమనిస్తోంది. కుంభకోణాల కాంగ్రెస్ కు కర్రుగాల్చి వాతపెడుతుంది' అని కేటీఆర్ హెచ్చరించారు.మూడింతలు పెంచిన అంచనా వ్యయం కాంగ్రెస్ ధన దాహానికి సజీవసాక్ష్యం' అని కేటీఆర్ ట్వీట్ చేశారు.

### చంద్రబాబు పాపాల ఎఫెక్ట్

# ప్రజలపై పడరాదు

### అందుకే ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేశాం

### లడ్డూపై దమ్ముంటే సీబీఐ విచారణ కోరాలి

### ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడి



**విశాఖపట్టణం, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** పార్టీ అధ్యక్షుడు జగన్ పిలుపు మేరకు వెంకటేశ్వర స్వామికి పూజలు నిర్వహించామని ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ వెల్లడించారు. స్వార్థ రాజకీయాల కోసం సాక్షాత్తు వెంకటేశ్వర స్వామి ప్రసాదం మీద ఆరోపణలు చేసిన సీఎం చంద్రబాబు పాపాల ఎఫెక్ట్ ప్రజలపై పడకూడదని వెంకటేశ్వర స్వామి వారికి పూజలు నిర్వహించామన్నారు. వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి జగన్‌ను వెళ్లనీయకుండా అడ్డుకున్నారని తెలిపారు. రాజకీయ ప్రయోజనాల కోసం చంద్రబాబు ఎంతటికైన దిగజారతాడని విమర్శించారు. చంద్రబాబు ఆడిన అబద్ధాలను నిజం చేయడానికి పడుతున్న తపన చూస్తుంటే జాలి వేస్తుందన్నారు. మీ ఆరోపణ నిజమైతే సీబీఐ విచారణ వేయమని కేంద్రానికి లెటర్ రాయాలని పేర్కొన్నారు. మీకు దమ్ము, ధైర్యం వుంటే కమిటీ వేయమని హైకోర్టులో అఫిడవిట్ వేయాలన్నారు. రాజకీయాల కోసం ఇలాంటి నీచ ఆలోచనలు ఎలా చేస్తున్నారని బొత్స ప్రశ్నించారు. స్టీల్ ప్లాంట్‌లో 4వేల ఉద్యోగాలు తీసే పరిస్థితి వచ్చిందని.. దీనికి మీరు ఏమి సమాధానం చెప్తారని ప్రశ్నలు గుప్పించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ అడ్డుకోవటానికి అడుగులు వేయడం మానేసి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ 100 రోజుల్లో రాష్ట్రంలో నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయన్నారు. ఈ 100 రోజుల్లో 27వేల కోట్ల రూపాయల అప్పులు చేశారని.. సంపద సృష్టిస్తామని చెప్పి అప్పులు సృష్టిస్తున్నారన్నారు. ప్రజలకు అమలు చేస్తామన్న సంక్షేమ పథకాలు ఎప్పటి నుండి ఇస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే థర్డ్ పార్టీ ఎంక్వైరీ వేయాలన్నారు. సీబీఐ గాని, హైకోర్టు గాని, సుప్రీంకోర్టు గాని ఎంక్వైరీ వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. కల్తీ నెయ్యి వాడినట్లు దమ్ముంటే నిరూపించాలని బొత్స సత్యనారాయణ సవాల్ చేశారు.

### స్వార్థ రాజకీయాల కోసం

# సీఎం చంద్రబాబు యత్నం

### తిరుమల లడ్డూపై పదేపదే దుష్ప్రచారం..

### మాజీమంత్రి పేర్ని నాని విమర్శలు



**విజయవాడ, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** కృష్ణా జిల్లా మచిలీపట్నంలో మాజీ మంత్రి పేర్ని నాని ఆధ్వర్యంలో పాప ప్రక్షాళన పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలియక అపచారం చేస్తే దేవుడు క్షమిస్తాడు.. కానీ, అన్ని తెలిసి సామాన్యుడు కూడా కాదు ఒక పాలకుడు సాక్షాత్తూ దేశంలోనే విరాజిల్లుతున్న తిరుమల తిరుపతి వేంకటేశ్వరుడుపై తన రాజకీయ దురుద్దేశంతో తన స్వార్థ రాజకీయాల కోసం తన ప్రత్యర్థి జగన్మోహన్ రెడ్డిని రాజకీయంగా అంతమొందించడానికి లడ్డూ ప్రసాదంపై విష ప్రచారం చేశారని అన్నారు.. తిరుపతి దేవస్థానం లేదా ఆ ఏడుకొండలు లేదా పరమ పవిత్రమైన వేంకటేశ్వర స్వామి దర్శనం కోసం నీ దేశం మొత్తం తహతహలాడుతుంది. అలాంటి సన్నిధిలో దొరికే పవిత్రమైన లడ్డూ ప్రసాదాన్ని ఈ రోజు అపవిత్రం జరగకపోయినా.. మలినమైపోయింది అంటూ పలుమార్లు మార్చి మార్చి అపవిత్రం జరిగిందని బొంకుతున్న పాలకులను చూస్తే ఈ రోజు జలిపడే కన్నా భయపడాల్సి వస్తుందన్నారు.. భగవంతుడు పాపుల నోరు శుద్ధి చేసే క్రమంలో చంద్రబాబు నోరు శుద్ధి చేయడం ప్రారంభించాడు.. స్వయంగా ఆలయ సంరక్షణ అధికారులు చెప్పారు.. నెయ్యిని ప్రక్కన పెట్టాం.. టెస్టుల్లో తప్పులు దొరికాయి.. కాబట్టి ప్రక్కన పెట్టాం అని చెప్పారని పేర్నినాని తెలిపారు.. కానీ, పూటకో కారణం చెప్పి యిప్పటికీ ఎక్కడికి వచ్చాడు చంద్రబాబు నెయ్యి వాడారు.. కానీ, ఎక్కడ ఎందులో వాడారో తెలియదని అంటున్నాడన్నారు.. 70 ఏళ్ల వయస్సులో ఈ బతుకు మనకు అవసరమా చంద్రబాబు గారు.. ఎన్నాళ్ళు బతికామన్నది కాదు.. ఎంత ఆదర్శంగా బతికి చూపించమనేది ముఖ్యం అన్నారు.. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే ప్రపంచం అంతా రాజకీయ నాయకుడు అంటే ఇలాగే బతకాలని చూపించిన నాయకుడు ఆయన అన్నారు.. 75 ఏళ్ల వయస్సు, 14 సంవత్సరాల ముఖ్యమంత్రి అయిన వ్యక్తి.. జగన్మోహన్ రెడ్డి దర్శించుకోవడానికి వెళ్తుంటే తిరుపతిలో ప్లెక్సీ లు పెట్టిస్తావా? అని మండిపడ్డారు.. తిరపతిలో పుట్టాను అంటున్నావు.. అసలు ఇక్కడ పుట్టావా..? ఏనాడైనా ప్లెక్సీల సంస్కృతి ఉందా? అని నిలదీశారు.. కోడి గుడ్లు, రంగు బుడగలు వేయించడానికి మనుషులను ఏర్పాటు చేశారని ఆరోపించారు.. కాషాయం రంగు పూకుముకున్న కొందరు హిందూ మతానికి రాష్ట్రంలో మేమే ప్రతినిధులం అంటూ ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారు అంటూ మాజీ మంత్రి పేర్ని నాని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# దుమారం రేపుతున్న జగన్ వ్యాఖ్యలు

### హిందూమతం..

### డిక్లరేషన్‌పై జగన్ అక్కసు

### మండిపడ్డ తెలుగుదేశం మంత్రులు





**అమరావతి, సెప్టెంబర్28 (క్విక్ టుడే న్యూస్):** హిందూమతం, తిరుమల డిక్లరేషన్‌పై మాజీ సిఎం, వైకాపా అధినేత జగన్ చేసిన వ్యాఖ్యలపై తీవ్ర దుమారం చెలరేగుతోంది. జగన్ అహంకారపూరిత వైఖరిని ప్రతి ఒక్కరూ ఖండిస్తున్నారు. 'వాట్ కైండ్ ఆఫ్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులరిజమ్ ఈజ్ దిస్. వాట్ కైండ్ ఆఫ్ సెక్యులర్ కంట్రీ వుయ్ ఆర్ లివింగ్ ఇన్. ఇదెక్కడి హిందూత్వం, ఇదెక్కడి హిందూయిజం.' అంటూ ప్రెస్ మీట్ లో జగన్ చేసిన కొన్ని వ్యాఖ్యలు వైరల్ గా మారాయి. ఈ వ్యాఖ్యలను హైలైట్ చేస్తూ టీడీపీ నేతలు కౌంటర్లిస్తున్నారు. మంత్రి నారా లోకేష్ ఇదెక్కడి వితండవాదం అని ట్వీట్ వేశారు. హిందూ మతాన్ని తప్పుబట్టడం అహంకారం అని చెప్పారు. పరమత సహనం, మత సామరస్యం పట్టని జగన్ ది మూర్ఖత్వం అని లోకేష్ విమర్శించారు 'దేశాన్ని తక్కువచేసి కించపరచే ఇదెక్కడి ధిక్కారం..?' అంటూ ట్విట్టర్ ద్వారా ప్రశ్నించారు. జగన్ వ్యాఖ్యలను మరో మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా ఖండించారు. దేశ సంప్రదాయాలు పాటించకపోగా, ఆ సంప్రదాయాలను బహిరంగంగా కించపరుస్తున్న జగన్ ను వెంటనే దేశం నుంచి బహిష్కరించాలన్నారు. ఎలాంటి దేశంలో బతుకుతు న్నామో.. అంటూ జగన్ చేసిన వ్యాఖ్యల్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఏ మతానికైనా కొన్ని సిద్ధాంతాలుంటాయని, వాటిని గౌరవించేవారే మంచి పౌరులు అవుతారన్నారు. మత విశ్వాసాలు, దేశ సంప్రదాయాలను కించపరుస్తూ, జగన్ రాజకీయ లబ్ధి పొందాలనుకోవటం బాధాకరం అని గొట్టిపాటి అన్నారు. ప్రజాస్వామ్యం కల్పించిన అవకాశాలతో అత్యున్నత పదవులు పొంది, వాటిని అడ్డం పెట్టుకుని దేశ సంపదను జగన్ కొల్లగొట్టారని విమర్శించారు. అదే దేశంలో ఉంటూ..ఆ దేశ సంప్రదాయా లను కించపరిచేలా మాట్లాడటం సరికాదన్నారు. తిరుమలకు అన్య మతస్తులు వెళ్తే డిక్లరేషన్ ఇవ్వాలనే నిబంధన పాటించాలని చెప్పే సరికి.. ఏకంగా దేశాన్ని, మత సామరస్యాలను కించపరుస్తున్నారని ఇదెక్కడి ఘోరం అని అన్నారు. దేశమన్నా, ఈ దేశ సంప్రదాయాలన్నా జగన్ కు ఏమాత్రం గౌరవం లేదని.. ఆ విషయాన్ని తనకు తానే బయటపెట్టుకున్నారని చెప్పారు. దేశ సంప్రదాయాలను కించపరిచే జగన్, ఈ దేశంలో మాత్రం ఎందుకుండాలని మంత్రి గొట్టిపాటి రవికుమార్ నిలదీశారు. ఎపీ హోం మంత్రి వంగలపూడి అనిత కూడా జగన్ వ్యాఖ్యలపై ఘాటుగా స్పందించారు. ఆఖరి నిమిషంలో తన పర్యటనను రద్దు చేసుకున్న జగన్, పోలీసులు నోటీసులిచ్చారంటూ అబద్ధాలు చెబుతున్నారని మండిపడ్డారు. అసత్యాలతో ఆయన ప్రజలను మభ్యపెట్టాలని చూస్తున్నారన్నారు. జగన్ పర్యటన సందర్భంగా వైసీపీకి చెందిన ఏఒక్క నాయకుడినైనా పోలీసులు గృహనిర్బంధం చేశారా అని ప్రశ్నించారు. జగన్ ని తిరుమలకు రావద్దని ఎవరూ నోటీసు ఇవ్వలేదని, తిరుమల వెళ్లేందుకు జగన్ కే ఇష్టం లేదని అన్నారు. డిక్లరేషన్ ఇచ్చే ఉద్దేశం లేక జగన్ తన పర్యటన ఆపేసుకున్నారని చెప్పారు. తిరుమలలో ప్రసాదం ఇస్తేనే తినకుండా పక్కన పెట్టేవాళ్లు ఆ ప్రసాదం రుచి గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు అనిత. లడ్డూ రుచి గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదని, ఆయన ఏనాడైనా తిరుమల లడ్డూ తిన్నారా అని అడిగారు. డిక్లరేషన్ ఇవ్వాలని అడిగితే, దళితుల అంశాన్ని ముడిపెట్టి అర్థం లేని ఆరోపణలు చేస్తున్నారని చెప్పారు అనిత. తన మతం మానవత్వం అని జగన్ అంటున్నారని, ఆయన నోటి వెంట వచ్చిన ఆ మాటతో.. ఆ పదమే సిగ్గు పడుతుందని కౌంటర్ ఇచ్చారు.

RNI NO : TELTEL/2023/86487
క్విక్ టుడే
CINEMA
QUICK TODAY
quicktodaynews.com
శుక్రవారం 20 సెప్టెంబర్ 2024


హైదరాబాద్ సింది.

**Owner, Editor, Printed & Published:** Gillala Buchi Reddy 12-114/1/85, Krishna Sai Nagar, Peerzadiguda, Medipally Mandal, Medchal-Malkajgiri District - 500098. Telangana. Printed at S.A Printers, D-No. 3-92 Shed No 2, Sy No 45 & 49, Sadasiv Nagar, Narapally Village, Ghatkasar Mandal, Medchal-Malkajgiri District, Telangana, -500098. **RNI NO TELTEL/2023/86487**, Cell: 8125972476. website: quicktodaynews.com, e-mail: quicktodaynews@gmail.com